

గవర్నర్ జిష్ణుదేవ్‌తో జేఎన్‌టీయూ, స్వీడన్ యూనివర్సిటీల ప్రతినిధులు

## జేఎన్‌టీయూను సందర్శించిన స్వీడన్ బీటీహెచ్ వర్సిటీ ప్రతినిధులు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూతో రెండు దశాబ్దాల ప్రయాణం ఫలప్రదంగా కొనసాగుతోందని స్వీడన్‌లోని బీటీహెచ్ (బ్లెకింగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) వైస్ చాన్స్‌లర్ హెన్రిక్ జాన్సన్ అన్నారు. ఇంటిగ్రేటెడ్ డబుల్ డిగ్రీ కోర్సుల కోసం జేఎన్‌టీయూతో ఎంఓయూ కుదుర్చుకొని 20ఏళ్లయిన నేపథ్యంలో వీసీ సహా పలువురు స్వీడన్ అధికారులు బుధవారం జేఎన్‌టీయూను సందర్శించారు. వీసీ హెన్రిక్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో డిమాండ్ ఆధారిత పరిశోధనల కోసం రెండు సంస్థలు మరింత సహకారాన్ని అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. అలాగే, జేఎన్‌టీయూ విద్యార్థులతో సమావేశమైన స్వీడన్ వర్సిటీ డిప్యూటీ వైస్ చాన్స్‌లర్ ఎవా లోవ్‌స్టాల్ మాట్లాడుతూ.. మూడున్నరేళ్ల పాటు జేఎన్టీయూలో చదివి ఏడాదిన్నర విద్యాభ్యాసం కోసం స్వీడన్ వచ్చిన విద్యార్థులు అద్భుతమైన పనితీరును కనబరుస్తున్నారని చెప్పారు. ఐడీడీఎంపీ కోర్సులోని పాఠ్యాంశాలు, స్వీడిష్ భాషా అవసరాలు, నివాస, పని అనుమతులు, ఉపాధి అవకాశాలు, పరిశ్రమల సహకారం, ఆవిష్కరణలకు సంబంధించిన విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు స్వీడన్ ప్రతినిధులు జవాబిచ్చారు.

జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జేఎన్‌టీయూతో బీటీహెచ్ 20ఏళ్ల విద్యా సహకారాన్ని పూర్తి చేసుకోవడం చిరస్మరణీయ సందర్భమన్నారు. ఈ భాగస్వామ్యాన్ని భవిష్యత్తులో మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు. బీటీహెచ్ ప్రతినిధుల బృందంతో జరిగిన సమావేశంలో జేఎన్‌టీయూ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర రావు, ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ కామాక్షి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వీడన్ ప్రతినిధుల బృందంతో పాటు జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిశారు.

# JNTUH to announce revised dates for Diamond Jubilee Celebrations and Global Alumni Meet 2025

HANS NEWS SERVICE
HYDERABAD

THE Jawaharlal Nehru Technological University Hyderabad (JNTUH) is set to unveil the revised dates for the much-anticipated Diamond Jubilee Celebrations of the University College of Engineering Science and Technology Hyderabad (UCESTH) and the JNTUH Global Alumni Meet 2025.

The official announcement will be made shortly *by the university authorities in coordination with the Directorate of Alumni Affairs.*

The university confirmed on Thursday that preparations are underway for a formal launch of the event logo and the detailed schedule.

These announcements are expected to mark the beginning of a series of commemorative activities celebrating 60 years of academic excellence and alumni engagement. The Diamond Jubilee Celebrations are poised to bring together past and present students, faculty, and distinguished alumni from across the globe.

The Global Alumni Meet 2025 is expected to serve as a platform for networking, knowledge exchange, and institutional collaboration, reinforcing JNTUH's legacy as a premier technological university in India.

University officials have expressed their enthusiasm for the upcoming events, emphasizing the importance of alumni contributions to the institution's growth and global reputation.

The Directorate of Alumni Affairs is coordinating closely with various departments to ensure that the celebrations reflect the university's rich heritage and future aspirations.

# ఎన్టీయూహెచ్కు స్వీడన్ బీటీహెచ్ ప్రతినిధులు

**అధ్యాపకుల మార్పిడిపై కీలక ఒప్పందం**

**మరిన్ని విభాగాలకు విస్తరించనున్న భాగస్వామ్యం**





కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : జేఎన్టీయూహెచ్, స్వీడన్కు చెందిన బ్లెకింగే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీటీహెచ్) మధ్య 19 ఏళ్లుగా కొనసాగుతున్న విద్యా సంబంధం కొత్త పుంతలు తొక్కింది. బీటీహెచ్ వైస్-ఛాన్సలర్ హెనిక్ జాన్సన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం వర్సిటీని సందర్శించి, భవిష్యత్ ప్రణాళికలపై చర్చించడంతో పాటు కీలక ఒప్పందంపై సంతకాలు చేసింది.పర్యటనలో భాగంగా ప్రతినిధి బృందం ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విభాగాలను సందర్శించి అధ్యాపకులు, విద్యార్థులతో ముచ్చటించింది. స్వీడన్లో ఉన్నత విద్య, పరిశోధన, ఉద్యోగావకాశాలపై విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు వారు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా అధ్యాపకుల మార్పిడికి సంబంధించి ఇరు విశ్వవిద్యాలయాల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ భాగస్వామ్యాన్ని ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాలకు కూడా విస్తరిస్తామని జేఎన్టీయూహెచ్ వైస్-ఛాన్సలర్ టి. కిషన్ కుమార్ రెడ్డి తెలిపారు. పరిశోధన రంగంలో సహకారాన్ని మరింత పెంచుతామని బీటీహెచ్ వైస్-ఛాన్సలర్ హెనిక్ జాన్సన్ పేర్కొన్నారు.అనంతరం ప్రతినిధి బృందం విశ్వవిద్యాలయ అధికారులతో కలిసి రాజ్భవన్లో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిసింది.

మనం
https://www.manamepaper.com/clip/147354
Hyderabad (16-10-2025)

# పరస్పర సహకారంతో మంచి ఫలితాలు

**• జేఎన్టీయూహెచ్‌ని సందర్శించిన బీటీహెచ్ ప్రతినిధులు**

బాలానగర్: స్వీడన్ దేశంలోని కార్ల్స్ క్రోనాలోని బ్లెకింగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీటీహెచ్) వీసీ హెన్రిక్ జాన్సన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం బుధవారం జేఎన్‌టీయూహెచ్‌ని సందర్శించింది. ఈ సందర్భంగా జేఎన్‌టీయూహెచ్-బీటీహెచ్ విద్యా సహకారంలో భాగంగా ఐడీడీఎంపీ కోర్సు అభ్యసిస్తున్న విద్యార్థులతో ఇంటరాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హెన్రిక్ జాన్సన్ మాట్లాడుతూ.. రెండు దశాబ్దాలుగా రెండు యూనివర్సిటీల పరస్పర సహకారంతో మంచి ఫలితాలు పొందుతున్నాయని తెలిపారు. అనంతరం జేఎన్‌టీయూహెచ్ వీసీ కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రెండు దేశాల మధ్య విద్యా సహకారం 19 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ కె. విజయ్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ జీ.వి. నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**విద్యార్థులతో ఇంటరాక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న బీటీహెచ్ వీసీ హెన్రిక్ జాన్సన్, జేఎన్‌టీయూహెచ్ వీసీ కిషన్ కుమార్ రెడ్డి తదితరులు**

# క్యాంపస్‌లో మత్తుకు చెక్

- కాలేజీలు, వర్సిటీల్లో టాస్క్‌ఫోర్స్ బృందాలు
- ఆచార్యులు, విద్యార్థులతో ప్రత్యేక నిఘా వ్యవస్థ





ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్ కళాశాలలు, ఉస్మానియా, జేఎన్‌టీయూ క్యాంపస్‌లలో మత్తు పదార్థాల వినియోగం కట్టడికి వర్సిటీలు ఈగల్ అధికారుల సమన్వయంతో కొత్తగా టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయనున్నాయి. అదనంగా ఆచార్యులు, విద్యార్థులతో ప్రత్యేక నిఘా ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. వీసీ, రిజిస్ట్రార్లు పర్యవేక్షించనున్నారు. అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల్లో వాటి యాజమాన్య ప్రతినిధులు ఈ బాధ్యత నిర్వర్తిస్తారు.

**రహస్య ఆపరేషన్..**

నగర శివార్లలోని కొన్ని ఇంజినీరింగ్ కాలేజీల్లో ఇటీవల కొందరు విద్యార్థులు గంజాయిని వినియోగించడంతో పాటు విక్రయిస్తున్నారు. మేడ్చల్ పరిధిలోని నాలుగు కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల నుంచి తరచూ గంజాయిని పట్టుకుంటున్నారు. ప్రాథమిక దశలోనే ఈ పరిస్థితికి అడ్డుకట్ట వేసేందుకు ఆచార్యులు, విద్యార్థులతో రహస్య ఆపరేషన్ నిర్వహించనున్నారు. • వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థుల ప్రవర్తనను సహ విద్యార్థులు, ఆచార్యులు రహస్యంగా గమనించి అలవాట్లు, ప్రవర్తనలో మార్పులను పసిగట్టనున్నారు. వారం పాటు ఇలా గమనించి మత్తు పదార్థాలు తీసుకుంటున్నట్లు అనుమానం రాగానే కౌన్సెలింగ్ ఇస్తారు. • ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు సక్రమంగా తరగతులకు హాజరవుతున్నారా? లేదా? గమనిస్తారు. తరచూ గైర్హాజరవుతున్న వారిని గుర్తించి తల్లిదండ్రులతో మాట్లాడతారు. అనుమానం వచ్చిన వారిపై నిఘా ఉంచి గంజాయి తీసుకుంటున్నారా? విక్రయిస్తున్నారా? వంటి అంశాలను నిర్ధారించుకుని చర్యలు చేపడతారు. • ఉస్మానియా, జేఎన్‌టీయూల్లో ఒక్కో క్యాంపస్‌లో ఐదు నుంచి పది వరకు రహస్య బృందాలను ఏర్పాటు చేస్తారు. బృందాల్లో ఎంపిక చేసే విద్యార్థుల వివరాలను గోప్యంగా ఉంచుతారు.

# JNTUH to announce revised dates for Diamond Jubilee Celebrations and Global Alumni Meet 2025

HANS NEWS SERVICE
HYDERABAD

THE Jawaharlal Nehru Technological University Hyderabad (JNTUH) is set to unveil the revised dates for the much-anticipated Diamond Jubilee Celebrations of the University College of Engineering Science and Technology Hyderabad (UCESTH) and the JNTUH Global Alumni Meet 2025.

The official announcement will be made shortly by the university authorities in coordination with the Directorate of Alumni Affairs.

The university confirmed on Thursday that preparations are underway for a formal launch of the event logo and the detailed schedule.

These announcements are expected to mark the beginning of a series of commemorative activities celebrating 60 years of academic excellence and alumni engagement. The Diamond Jubilee Celebrations are poised to bring together past and present students, faculty, and distinguished alumni from across the globe.

The Global Alumni Meet 2025 is expected to serve as a platform for networking, knowledge exchange, and institutional collaboration, reinforcing JNTUH's legacy as a premier technological university in India.

University officials have expressed their enthusiasm for the upcoming events, emphasizing the importance of alumni contributions to the institution's growth and global reputation.

The Directorate of Alumni Affairs is coordinating closely with various departments to ensure that the celebrations reflect the university's rich heritage and future aspirations.

# జేఎన్‌టీయూను సందర్శించిన స్వీడన్ బృందం

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: స్వీడన్ బ్లెకింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(బీటీహెచ్) బృందం బుధవారం జేఎన్‌టీయూను సందర్శించింది. బీటీహెచ్ వీసీ ప్రొఫెసర్ హెన్రిక్ జాన్సన్ నేతృత్వంలోని బృందం వర్సిటీలోని ఈసీఈ, సీఎస్ఈ విభాగాలను సందర్శించారు. రెండు వర్సిటీల ఒప్పందంతో నడుస్తున్న ఐడీడీఎంపీ కోర్సులు చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజి కోసం చేసుకున్న ఒప్పందంపై సంతకాలు చేసి ఇరు వర్సిటీల వీసీలు పత్రాలు మార్చుకున్నారు. కార్యక్రమంలో రెక్టార్ డాక్టర్ కె.విజయ్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డీఏపీ డైరెక్టర్ డాక్టర్ వి.కామాక్షిప్రసాద్, బీటీహెచ్ ప్రతినిధులు వాన్య లిండ్‌బర్గ్, గురుదత్ వేల్పుల, ఎవాలోవేస్టాల్, అబ్దుల్లా అబాద్కాన్, ఈటర్సన్ బోపీటర్సన్ తదితరులు పాల్గొన్నారు.



**ఒప్పంద పత్రాలను చూపుతున్న వీసీ టీకేకే రెడ్డి, హెన్రిక్ జాన్సన్**

# జేఎన్‌టీయూను సందర్శించిన స్వీడెన్ ప్రతినిధులు

హైదరాబాద్, అక్టోబర్15 (నమస్తే తెలంగాణ): జేఎన్‌టీయూను స్వీడెన్‌లోని బెక్లింగే ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీటీహెచ్) వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ హెన్రిక్ జాన్సన్ ఆధ్వర్యంలో బృందం సభ్యులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆ యూనివర్సిటీ విద్యార్థులతో వారు ముచ్చటించారు. అనంతరం ఫ్యాకల్టీ అంశాలపై పరస్పరం చర్చించుకున్నారు. ఈ మేరకు ఇరు యూనివర్సిటీల ఉన్నాధికారులు ఎంవోయూ చేసుకున్నారు. ఆ తర్వాత స్వీడెన్ బృందం రాష్ట్ర గవర్నర్ జిష్టుదేవ్‌వర్మను మర్యాదపూర్వకంగా కలిశారు.

